అప్పనపల్లి ఆలయానికి పోటెత్తిన భక్తులు 6లో



షూటింగ్‌కు సిద్ధమవుతున్న యూనిట్

గేమ్ చేంజర్ షూటింగ్

హీరో రామ్‌చరణ్‌పై పలు సన్నివేశాల చిత్రీకరణ

ప్రముఖ దర్శకుడు శంకర్ దర్శకత్వంలో గేమ్ చేంజర్ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఆత్రేయపురం మండలం పేరవరంలో హీరో రామ్‌చరణ్‌పై పలు సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. రామ్‌చరణ్ ఓ ప్రభుత్వ ఉన్నతాధికారిగా ఉన్న సీన్స్‌ను షూట్ చేస్తున్నారు. చుట్టుపక్కల ప్రాంతాల వారు తరలిరావడంతో ఆ ప్రాంతం సందడిగా మారింది.. వార్త..6లో



వాడపల్లి వెంకన్న ఆలయంలో ఉంగుటూరు ఎమ్మెల్యే విజేత ధర్మరాజు

భక్తవత్సల గోవిందా

వాడపల్లి వెంకన్న సన్నిధి శనివారం భక్తజనంతో నిండిపోయింది..వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు..క్యూలైన్లు కిక్కిరిసిపోయాయి. భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

వార్త : 6లో



హౌసింగ్ ఉద్యోగులకు జీతాలు రాలేదు

ఒకటో తేదీ దాటి 8 రోజులు గడిచినా వేతనాలు లేవు

ఎప్పుడు విడుదలవుతాయో తెలియని పరిస్థితి

అమలాపురం రూరల్, జూన్ 8: ఈ నెలలో ఇప్పటికే ఎనిమిది రోజులు గడిచిపోయాయి. ఇంత వరకు గృహ నిర్మాణశాఖలో పనిచేస్తున్న అధికారులు, సిబ్బందికి మాత్రం ప్రభుత్వం జీతాలు విడుదల చేయలేదు. అసలు ఎప్పుడు విడుదల చేస్తారో తెలియని అయోమయ పరిస్థితి ఆ శాఖ ఉద్యోగుల్లో నెలకొంది. వైసీపీ ప్రభుత్వ హయాంలో గృహనిర్మాణ శాఖకు ప్రత్యేకంగా బడ్జెట్‌ను కేటాయించకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత మూడు నెలలుగా ఉద్యోగులకు వైసీపీ ప్రభుత్వం జీతాలు చెల్లించలేదు. ఇక గృహనిర్మాణశాఖలో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ కంప్యూటర్ ఆపరేటర్లు, అవుట్ సోర్సింగ్ వర్కింగ్ ఇన్‌స్పెక్టర్లకు మాత్రం జీతాలను చెల్లించినప్పటికీ మే నెలకు సంబంధించి ఇంత వరకు వారికి జీతాలు విడుదల చేయలేదు. గృహనిర్మాణ శాఖలో గత మూడు నెలలుగా ఇదే పరిస్థితి నెలకొంది. జీతాలు సకాలంలో విడుదల కాకపోవడంతో ఈఎంఐలు సకాలంలో చెల్లించక ఉద్యోగులు, సిబ్బంది బ్యాంకులకు డిఫాల్టర్లుగా మిగిలిపోతున్నామని ఆ శాఖ ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. ప్రతీ నెల అప్పులు చేసి కుటుంబాలను గడుపుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని సిబ్బంది ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినందున గృహనిర్మాణ శాఖ అధికారులకు అందరితో సమానంగా జీతాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



గాడి తప్పింది..

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో స్థానిక సంస్థల్లో పాలన కుంటు పడింది. ఈ ఏడాది మార్చి 16 నుంచి జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చింది. ఈ నెల 6వ తేదీతో ఎన్నికల కోడ్ ముగిసింది. అయినప్పటికీ పాలన ఇంకా గాడిలో పడలేదు.

- సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో స్థానిక సంస్థల్లో పరిపాలన అస్తవ్యస్తం
- కోడ్ పేరుతో ఎక్కడి పనులు అక్కడే
- కొత్త ప్రభుత్వం వచ్చాక చూసుకుందాములే అనే నిర్లిప్తతతో ఉద్యోగులు
- బదిలీలు కూడా ఉండనుండడంతో అలసత్వం
- పనులు ముందుకెళ్లక ఇబ్బందులు

అమలాపురం టౌన్, జూన్ 8:

15 రోజులు ఆగాల్సిందేనా..

జిల్లాలో అధికారిక పాలన గాడిన పడాలంటే మరో పక్షం రోజులు ఆగాల్సిందేనంటున్నారు అధికారులు. ఎన్నికల ప్రవర్తనానియమావళి ముగిసినప్పటికీ పాలన మాత్రం గాడిన పడకపోవడంతో కీలకమైన పనులు ముందుకు సాగడంలేదు. ప్రభుత్వ శాఖల్లో నెలకొన్న ప్రతిష్టంభనతో అనేకమంది ఇబ్బందులకు గురవుతున్నారు. ముఖ్యంగా పట్టణాలు, గ్రామపంచాయతీల్లో ఏ ఒక్క పనీ ముందుకు సాగడంలేదు సరికదా వందల కోట్ల రూపాయల విలువైన కాంట్రాక్టు బిల్లులు చెల్లింపులు నిలుపుదల చేయడంతో కాంట్రాక్టర్లు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు. ఎన్నికల కారణంగా ఇప్పటివరకు కాలయాపన చేసిన అధికారులు ప్రభుత్వం ఏర్పాటై పాలన సాగిస్తే తప్ప వీటిపై దృష్టి సారించలేమని చేతులెత్తేస్తున్నారు. గత మూడు నెలలుగా కొనసాగిన సార్వత్రిక ఎన్నికల ప్రవర్తనానియమావళి జిల్లాలో ఇప్పటికే ముగిసింది. టీడీపీ అధినేత చంద్రబాబు ఈ నెల 12వ తేదీన కూటమి తరపున ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి మంత్రివర్గాన్ని ఏర్పాటుచేసి జిల్లా శాఖలకు తగుసూచనలు ఇస్తే తప్ప పాలనాపరమైన వ్యవహారాల్లో కీలకశాఖల అధికారులెవ్వరూ జోక్యం చేసుకునే అవకాశం లేదని తెలుస్తుంది. ఇప్పటికే ప్రభుత్వ శాఖల అధికారులు అన్ని కార్యాలయాల్లోను మొక్కుబడిగానే విధులు నిర్వహిస్తున్నారు. కొందరైతే ఎన్నికల బడలికల నేపథ్యంలో సెలవులు పెట్టి వెళ్లిపోతుంటే మరికొందరు విధులకు నామమాత్రంగా హాజరుకావడం వల్ల జిల్లా వ్యాప్తంగా కార్యాలయాలన్నీ వెలవెలబోతున్నాయి.

గత నాలుగు నెలలుగా పంచాయతీలు, మున్సిపాలిటీల్లోని పాలనాపరమైన ఖర్చుల బిల్లులకు ఆయా శాఖల ఉన్నతాధికారులు ఆమోదం తెలపకపోవడంతో పెద్దసంఖ్యలో కాంట్రాక్టర్లు ఇబ్బందులకు గురవుతున్నారు.

కొత్త ప్రభుత్వంలో కీలకశాఖల అధికారులకు స్థానచలనం కలిగే అవకాశమున్నందున ప్రస్తుత పరిపాలనా వ్యవహారాల్లో అంటీముట్టనట్టు వ్యవహరించడం వల్ల కీలకశాఖల్లో పాలన సంక్షోభం నెల

నిలిచిన బిల్లుల చెల్లింపులు

కొంది. అమలాపురం మున్సిపాలిటీలో కోట్ల రూపాయల మేర బిల్లులు చెల్లింపులు నిలిచిపోవడం వల్ల కాంట్రాక్టర్లు ఇబ్బందులకు గురవుతున్నారు. అదే విధంగా పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బీ, ఆర్‌డబ్ల్యూఎస్‌తో పాటు వివిధ శాఖల్లో పనులు స్తంభించిపోయాయి. పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో జగనన్న కాలనీలో ఏడాది క్రితం వేసిన రోడ్లకు సైతం ఇంత వరకు బిల్లులు చెల్లించలేదు. ఎన్నికల గడువు సమీపిస్తున్న సమయంలో ఓట్ల లబ్ధి కోసం వైసీపీ ప్రభుత్వం గడపగడపకు మన ప్రభుత్వం పేరిట ప్రతీ సచివాలయానికి రూ.20 లక్షలు చొప్పున కేటాయించి పనులను హడావిడిగా ప్రారంభించారు. చాలా చోట్ల పనులు పూర్తి అయినప్పటికీ వాటికి బిల్లులు చెల్లించే పరిస్థితి లేకుండా పోయింది. వైసీపీ పాలనలో ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనుల్లో భాగంగా ఒక్కో కాంట్రాక్టరుకు రూ.5 లక్షల నుంచి రూ.15 లక్షల వరకు డిపాజిట్లు కూడా చెల్లించలేని పరిస్థితి. ప్రభుత్వం మారడంతో గత ప్రభుత్వ హయాంలో చేసిన పనులకు బిల్లులు ఎప్పుడు విడుదల చేస్తారా అని ఆశగా ఎదురు చూస్తున్నారు. ఎన్నికల ముందు నుంచే పంచాయతీల్లో అభివృద్ధి ప్రణాళికలకు గ్రామసభ ఆమోదం లేకపోవడంతో అభివృద్ధి పూర్తిగా కుంటుపడింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పంచాయతీలు యాక్షన్ ప్లాన్‌లు సిద్ధం చేసుకోవాల్సి ఉంది. అయితే కోడ్ అమలులోకి రావడంతో అభివృద్ధి ప్రణాళిక నిలిచిపోయింది. ప్రభుత్వం బాధ్యతలు చేపట్టిన వెంటనే పంచాయతీ పాలనపై దృష్టి సారించాలని స్థానిక సంస్థల ప్రతినిధులు కోరుతున్నారు. రాజ్యాంగ బద్ధంగా పంచాయతీల సర్పంచ్‌లకు విధులు, నిధులు కేటాయించాలని కోరుతున్నారు. వైసీపీ ప్రభుత్వంలో స్థానిక సంస్థల ప్రతినిధులు ఉత్సవ విగ్రహాలుగా మిగిలిపోయారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు.

ట'మోత'

మార్కెట్‌లో కిలో రూ.60



మండపేట, జూన్ 8: వారం రోజుల క్రితం వరకు మార్కెట్‌లో టమాట కిలో రూ.25 ఉండేది. ఇప్పుడు ఎంతో తెలుసా? కిలో రూ.50 నుంచి రూ.60 పలుకుతోంది. ఎండలు కారణంగా టమాట పంట దెబ్బతినటమే ధర పెరుగుదలకు కారణమని వ్యాపారులు చెబుతున్నారు. ఇప్పుడు ప్రతి ఇంటా టమాట వినియోగం పెరిగింది. దీంతో డిమాండ్ ఏర్పడింది. జిల్లాలోని మార్కెట్లకు ఎక్కువగా మదనపల్లి నుంచి టమాట వస్తుంది. అక్కడ పంటలు బాగా దెబ్బతినటం, ఎండలు వర్షం కారణంగా ఉన్న పంట పాడవడంతో కొద్దిరోజులు టమాట ధరలు ఇలానే ఉంటాయని వ్యాపారులు చెబుతున్నారు. మరోపక్క రైతు బజారులో టమాట కిలో 40గా బోర్డు రేటు ఉన్నప్పటికీ మార్కెట్‌లో ఏర్పడిన గిరాకీతో అక్కడ కూడా రూ.45 నుంచి రూ.50 వరకు వ్యాపారులు అమ్మేస్తున్నారు. ఇక బయట మార్కెట్‌లో టమాట నాణ్యతను బట్టి కిలో రూ.60 వరకు విక్రయిస్తున్నారు. మొత్తం మీద మార్కెట్‌లో టమాట ధర పెరగడంతో సామాన్యులు వినియోగాన్ని తగ్గిస్తున్నారు. కొత్త పంట చేతికందితే తప్ప టమాట ధర దిగి వచ్చే పరిస్థితి లేదని తెలుస్తోంది. అలాగే స్థానికంగా లంకల్లో వేసిన పంట మార్కెట్‌కు చేరితే ధర తగ్గే అవకాశం ఉందని రైతులు అంటున్నారు.



ఆలయ ప్రాంగణంలో అభిషేకాలు నిర్వహిస్తున్న దృశ్యం

భక్తుల రద్దీ

కొత్తపేట, జూన్ 8: మందపల్లి శనేశ్వర (మందేశ్వర) స్వామివారి ఆలయానికి శనివారం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. వేకువజాము నుంచే స్వామివారి సర్వదర్శనములకు తైలాభిషేకాలకు క్యూకట్టారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ సేవల ద్వారా స్వామివారికి రూ.2,34,737 ఒక్కరోజు ఆదాయం వచ్చినట్లు ఆలయ సహాయ కమిషనర్, ఈవో కె.విజయలక్ష్మి తెలిపారు.

అంచనాలు తలకిందులు

అన్నిచోట్లా టీడీపీకే మెజార్టీ

అమలాపురం టౌన్, జూన్ 8: అంచనాలన్నీ తలకిందులయ్యాయి. ఎవరూ ఊహించని విధంగా సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లు తీర్పు ఇచ్చారు. ఈ తీర్పు ప్రభావం రాజకీయ నాయకులపై కూడా తీవ్ర ప్రభావం చూపనుంది. రాష్ట్ర మంత్రిగా పనిచేసిన పినిపే విశ్వరూప్ అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థి అయితాబత్తుల ఆనందరావుతో పోటీ పడ్డారు. గ్రామీణ ప్రాంత ఓట్లు అత్యధికంగా వైసీపీకే వస్తాయని ఆ పార్టీ నాయకులు అంచనాలు వేసుకున్నారు. అమలాపురం పట్టణంలో వైసీపీకి ఓట్లు తగ్గినా అంతగా నష్టం ఉండదని భావించారు. నాయకుల అంచనాలు తలకిందులు చేస్తూ ఓటర్లు తీర్పు ఇచ్చారు. ఉప్పలగుప్తం మండలంలో వైసీపీకి భారీ మెజార్టీ వచ్చిందని భావించారు. చివరకు ఆ మండలంలో కూడా టీడీపీ హవానే కొనసాగింది. నియోజకవర్గంలో అత్యధికంగా అమలాపురం రూరల్ మండలంలో టీడీపీకి 12,260 ఓట్ల ఆధిక్యత లభించగా అత్యల్పంగా ఉప్పలగుప్తం మండలం 6,185 ఓట్ల మెజార్టీ దక్కింది. అల్లవరం మండలంలో టీడీపీకి 7,383 ఓట్ల ఆధిక్యత రాగా అమలాపురం పట్టణంలో అత్యధికంగా 12,004 ఓట్ల ఆధిక్యత లభించింది. సార్వత్రిక ఎన్నికల ఈవీఎంలలో పోలైన ఓట్లలో టీడీపీకి 1,02,426 ఓట్లు రాగా వైసీపీకి 64,594 ఓట్లు లభించాయి. నియోజకవర్గంలో టీడీపీకి 37,832 ఆధిక్యత లభించింది. మండలాల వారీగా ఆయా పార్టీలకు లభించిన ఓట్లు ఇలా ఉన్నాయి. నియోజకవర్గంలో 1 నుంచి 23వ పోలింగ్ కేంద్రాలు, 68 నుంచి 119 పోలింగ్ కేంద్రాల వరకు అమలాపురం రూరల్ మండల పరిధిలోకి వస్తుంది. ఆయా పోలింగ్ బూత్‌లలో టీడీపీకి 34,765 ఓట్లు పోలవగా వైసీపీకి 22,505 ఓట్లు రాగా టీడీపీకి 12,260 ఓట్ల ఆధిక్యత లభించింది. 24 నుంచి 67వ నంబరు పోలింగ్ బూత్ వరకు అమలాపురం పట్టణ పరిధిలోకి వస్తుంది. ఆయా పోలింగ్ కేంద్రాల్లో టీడీపీకి 20,976 ఓట్లు పోలవగా వైసీపీకి 8,972 ఓట్లు రాగా టీడీపీకి 12,004 ఓట్లు ఆధిక్యత లభించింది. 120 నుంచి 183 పోలింగ్ కేంద్రం వరకు అల్లవరం మండల పరిధిలోకి వస్తుంది. ఆయా బూత్‌లలో టీడీపీకి 24,424 ఓట్లు పోలవగా వైసీపీకి 17,041 ఓట్లు రాగా, టీడీపీకి 7,383 ఓట్లు ఆధిక్యత లభించింది. 184 నుంచి 235 పోలింగ్ కేంద్రం వరకు ఉప్పలగుప్తం మండల పరిధిలోకి వస్తుంది. ఆయా బూత్‌లలో టీడీపీకి 22,261 ఓట్లు పోలవగా వైసీపీకి 16,076 ఓట్లు రాగా టీడీపీకి 6,185 ఓట్ల ఆధిక్యత లభించింది.



మండపేట: నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే విజేత వేగుళ్ల

అక్షర యోధుడికి నివాళులు

తెలుగు గడ్డపై పత్రికా రంగానికి ఎనలేని సేవలు అందించిన అక్షర యోధుడు రామోజీరావు కన్నుమూయడంతో జిల్లా వ్యాప్తంగా పలు సంఘాలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పత్రికా ప్రతినిధులు నివాళులర్పించారు. 7లో..

ఉత్తర్వుల కోసం వేచి చూస్తారా?

చర్చనీయాంశంగా అన్నవరం దేవస్థానం పాలకమండలి సభ్యుల భవితవ్యం 6లో..



ద్రాక్షారామలో సీఐఎస్‌ఎఫ్ సిబ్బందితో కవాతు

చట్టాన్ని అతిక్రమిస్తే చర్యలే..

కేంద్ర బలగాలతో కవాతు

అమలాపురం, జూన్ 8(ఆంధ్రజ్యోతి): చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే ఎటువంటి వారినైనా ఊపేక్షించేది లేదని ఎస్పీ ఎస్.శ్రీధర్ హెచ్చరించారు. శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా పోలీసులు పనిచేస్తున్నారన్నారు. శాంతియుత వాతావరణానికి భంగం కలిగించవద్దని, ప్రతీ సమస్యకు పరిష్కార మార్గాలు ఉంటాయని, చట్ట పరిధిలో వాటిని పరిష్కరించుకోవాలన్నారు. జిల్లాలో ఎవరైనా కవ్వింపు చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సార్వత్రిక ఎన్నికల అనంతరం ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా శనివారం కేంద్ర బలగాలతో జిల్లాలోని ముఖ్య కూడళ్లలో కవాతులు నిర్వహించినట్టు తెలిపారు. అదనపు ఎస్పీ ఎస్.ఖాదర్‌బాషా పర్యవేక్షణలో సమస్యాత్మక ప్రాంతాలతో పాటు గ్రామాల్లో పోలీసు నిఘా కొనసాగుతుందన్నారు. దీనిలో భాగంగా రామచంద్రపురం డీఎస్పీ బి.రామకృష్ణ, సీఐ పి.దొరరాజు సీఐఎస్‌ఎఫ్ సిబ్బందితో కలిసి రామచంద్రపురంలో కవాతు నిర్వహించారు. ద్రాక్షారామలో ఎస్ఐ జి.సురేంద్ర ఆధ్వర్యంలో కవాతు జరిగింది. పామర్రులో ఎస్ఐ ఎస్కే జానీబాషా ఆధ్వర్యంలో సీఐఎస్‌ఎఫ్ సిబ్బంది గంగవరం, మసకపల్లి, దంగేరు, కోటిపల్లి గ్రామాల్లో కవాతు నిర్వహించారు. ప్రశాంతంగా ఉండే కోనసీమలో ఎటువంటి అలజడులు సృష్టించవద్దన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతీఒక్కరూ సహకరించాలని ఎస్పీ కోరారు.



వర్షపాతం వివరాలు

అమలాపురం టౌన్, జూన్ 8: జిల్లాలో అత్యధికంగా మామిడికుదురు మండలంలో 47.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా అత్యల్పంగా పి.గన్నవరంలో 1.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. తెల్లవారుజాము నుంచి కురిసిన వర్షపాతం వివరాలు ఇలా ఉన్నాయి. రాయవరంలో 4.8 మిల్లీమీటర్లు, రామచంద్రపురంలో 4.4, ఆలమూరులో 16.2, రావులపాలెంలో 4.8, కొత్తపేటలో 3.2, కపిలేశ్వరపురంలో 8.6, కె.గంగవరంలో 3.2, ఐ.పోలవరంలో 15, ముమ్మిడివరంలో 24.2, అయినవిల్లిలో 5.2, అంబాజీపేటలో 11.8, రాజోలులో 34.2, మలికిపురంలో 47.2, సఖినేటిపల్లిలో 37.2, అల్లవరంలో 28, ఉప్పలగుప్తంలో 16, కాట్రేనికోనలో 7.4, అమలాపురంలో 8.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.



స్వచ్ఛందంగా రాజీనామా చేస్తారా... ఉత్తర్వుల కోసం వేచిచూస్తారా?

● చర్చనీయాంశంగా అన్నవరం దేవస్థానం పాలకమండలి సభ్యుల భవితవ్యం ● చోటు దక్కించుకునేందుకు ద్వితీయశ్రేణి నాయకుల ప్రయత్నాలు

అన్నవరం, జూన్ 8: ప్రముఖ పుణ్యక్షేత్రమైన సత్యదేవుడి సన్నిధిలో పాలక మండలి సభ్యులు కొనసాగింపు రత్నగిరిపై చర్చనీయాంశంగా మా రింది. ప్రతి రెండేళ్లకు ఒకసారి ప్రభుత్వాలు తమ నాయకుల సిఫార్స్‌తో వారి అనుచరులకు పాలకమండలి సభ్యులుగా నియమిస్తారు. గత ప్రభుత్వంలో రెండు పర్యాయాలు పాలకమండలిని నియమించగా ప్రస్తుతం ఉన్న పాలకమండలి 2023 ఫిబ్రవరి 9న ప్రమాణస్వీకారం చేయగా వారికి 2025 ఫిబ్రవరి 8తో గడువు ముగియనుంది. నూతనంగా ఎన్‌డీఏ ప్రభుత్వం కొలువుదీరనుండడంతో పలు చోట్ల నామినేటెడ్ పదవులకు కొందరు స్వచ్ఛందంగా రాజీనామాలు చేస్తుండగా అన్నవరం దేవస్థానంలో సభ్యులు మాత్రం స్వచ్ఛందంగా తప్పుకుంటారా లేక ప్రభుత్వ ఉత్తర్వులు వచ్చేవరకు వేచిచూస్తారా అనేది తేలాల్సి ఉంది. కొత్త ప్రభుత్వం కొలువుదీరకముందే సీఎంవో కార్యాలయం నామినేటెడ్ పోస్టులను రద్దు చేస్తున్నట్లు ఇప్పటికే ఉత్తర్వులు వెలువరించగా ఆదేశాలు సంబంధిత కార్యాలయాలకు చేరలేదు. ప్రస్తుతం ఉన్న పాలకమండలిలో చైర్మన్, ఐ.వి. రోహిత్ వంశపారంపర్య ధర్మకర్తగా, ప్రధానార్చకులు ఎక్స్ అఫీషియో సభ్యుడిగా కొనసాగుతున్నారు. వీరిద్దరు మినహా ఉత్తర్వులు వెలువడితే 14 మంది సభ్యులు రాజీనామాలు చేయాల్సిందే. దేవస్థానంలో పాలకమండలి సభ్యులు ఆలయ అభివృద్ధి, భక్తుల సౌకర్యాలపై దృష్టిసారించాల్సి ఉన్నప్పటికీ అవేమీ పట్టించుకోకుండా కేవలం తమ అనుచరగణంకి దర్శనాలు, సత్రంగదులు కేటాయించలేదంటూ సమావేశపు హాలులో చర్చించడంతో అప్పట్లో పలు విమర్శలు వచ్చాయి. ఎన్నికల కోడ్ నేపథ్యంలో గత రెండునెలలుగా ఎటువంటి పాలకమండలి సమావేశాలు నిర్వహించలేదు. ప్రభుత్వం మారకుండా ఉంటే జూన్ చివరివారంలో పాలకమండలి సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. ప్రభుత్వం మారడంతో ప్రస్తుత బోర్డు సభ్యులతో ఇక సమావేశం లేకుండానే సెండాఫ్ ఇచ్చే అవకాశాలు ఎక్కువ కనిపిస్తున్నాయి. నూతన పాలకమండలి నియామకానికి ఇంకా రెండు, మూడు నెలల సమయం పడుతుండడంతో చైర్మన్‌తో ఈవో, సంబంధిత విభాగాల అధికారులు చర్చించి ముఖ్యమైన అంశాలకు ఆమోదం తెలుపుతారు. నూతన ప్రభుత్వంలో కొత్త పాలకమండలిలో చోటు దక్కించుకునేందుకు ఇప్పటికే కొందరు ద్వితీయ శ్రేణి నాయకులు ప్రయత్నాలు ప్రారంభించారు. గత టీడీపీ హయాంలో పాలకమండలి సభ్యుల నియామకానికి నోటిఫికేషన్ జారీచేసి దరఖాస్తులు ఆహ్వానించి వారిని నియమించే ముందు సంబంధిత పోలీస్‌స్టేషన్‌లలో ఆయా ఆశావాహులపై ఎటువంటి క్రిమినల్ కేసులు ఉన్నా వారి పేర్లను నిర్మోహమాటంగా తొలగించేవారు. వైసీపీ ప్రభుత్వంలో ఎటు వంటి నోటిఫికేషన్లు, విచారణలు లేకుండానే నేరుగా సభ్యులను నియమిస్తూ జీవోను జారీ చేశారు. త్వరలో వచ్చే నూతన పాలకమండలి సభ్యుల నియామకంలో పాత విధానం కొనసాగిస్తారా, వైసీపీ తీసుకొచ్చిన విధానం కొనసాగిస్తారో వేచిచూడాలి. పాలకమండలి నియామకంలో తుని, ప్రత్తిపాడు నియోజకవర్గాలనుంచి ఇద్దరు, జగ్గంపేట, కాకి నాడ, రాజమహేంద్రవరం, పిఠాపురం నియోజకవర్గాల నుంచి ఒక్కొ క్కరూ ఇతర ప్రాంతాల్లో పట్టున్న ఎమ్మెల్యేలు తమ అనుచరులకు పాలకమండలిలో సభ్యత్వం ఇప్పించేవారు. త్వరలో కొలువుదీరే ఎన్‌డీఏ ప్ర భుత్వంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకుల ప్రాధాన్యం కల్పించాల్సి ఉండడంతో కూర్పు ఏవిధంగా ఉంటుందో వేచిచూడాలి. వైసీపీ ప్రభుత్వంలో డోనార్ కోటా కింద ద్వారంపూడిచంద్రశేఖరరెడ్డి మామకు రెండు పర్యాయాలు అవకాశం ఇవ్వడం మరో విశేషం.





రామ్‌చరణ్ కలెక్టర్‌గా కారులో వెళుతూ అరటి సైకిల్‌ను ఢీకొన్న సన్నివేశం

కలెక్టర్ పాత్రలో రామ్‌చరణ్ షూటింగ్ దృశ్యం

గేమ్ చేంజర్ సినిమా సందడి

● పేరవరంలో రామ్‌చరణ్‌పై షూటింగ్ సన్నివేశాల చిత్రీకరణ

ఆత్రేయపురం, జూన్ 8: ప్రముఖ హీరో రామ్‌చరణ్ కథానాయకుడిగా నిర్మిస్తున్న గేమ్ చేంజర్ సిని మా షూటింగ్ సన్నివేషాలు కోనసీమలో శరవేగంగా రూపొందిస్తున్నారు. ప్రముఖ దర్శకుడు శంకర్ పర్యవేక్షణలో పేరవరం ఆర్‌అండ్‌బీ రోడ్డుపై శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు చలనచిత్ర సన్నివేషాలు రూపొందించారు. రామ్‌చరణ్ కలెక్టర్ పాత్రలో నటిస్తున్న సన్నివేషాలను రూపొందించారు. సింహచలం, విశాఖపట్నం, మార్గాల్లో వెళుతున్నట్లుగా రోడ్డు నెమ్‌ప్లేట్లను ఏర్పాటుచేసిన దృశ్యాలు, రోడ్డు పక్కనే కొబ్బరిబొండాలు, తాటిముంజుల దుకాణాలు నెలకొల్పడం, హైటెక్ బస్సు అరటి సైకిల్‌ను ఢీకొట్టడం, యువకులు సైకిళ్లపై వెళ్తున్న దృశ్యాలను చిత్రీకరించారు. రామ్‌చరణ్ సినిమా సందడి దృశ్యాలను అభిమానులు కనులారా విక్షించారు. ఈ సినిమాలోని పలు సన్నివేషాలను తెరకెక్కించారు.

భక్తవత్సల గోవిందా!

● వాడపల్లి వెంకన్న ఒక్కరోజు ఆదాయం రూ.38.36లక్షలు
● స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే విజేతలు





వాడపల్లి వెంకన్న ఆలయంలో పోటెత్తిన భక్తులు

ఆత్రేయపురం, జూన్ 8: కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం భక్తజనం పోటెత్తారు. వేకువజామునే స్వామి వారికి సుప్రభాతసేవ, ఐశ్వర్యలక్ష్మీహోమం, బాలభోగం తదితర కార్యక్రమాలను, శాస్త్రోక్తంగా నిర్వహించి స్వా మివారిని వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. వివిధ రాష్ట్రాల నుంచి తరలివచ్చిన భక్తులు స్వామివారి తిరువీధులలో ఏడు ప్రదక్షణలు నిర్వహించుకుని భారీ క్యూలైన్ల స్వామివారిని దర్శించుకున్నారు. తులభారాలు, కానుకలు, తలనీలాలు సమర్పించుకుని అన్నప్రసాదం స్వీకరించారు. భారీ క్యూలైన్ల ద్వారా గోవిందనామస్మరణతో అశేష భక్తజనం స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం రాత్రి వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు భక్తులను అలరించాయి. మండపేట ఎమ్మెల్యే విజేత వేగుళ్ళ జోగేశ్వరావు, ఉంగుటూరి ఎమ్మెల్యే విజేత పత్సమట్ల ధర్మరాజులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాజకీయ ప్రముఖులు, ప్రభుత్వ ఉద్యో గులు స్వామివారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు. వివిధ సేవల ద్వారా స్వామివారి ఒక్కరోజు ఆదా యం రూ.38.36 లక్షలు లభించినట్టు డిప్యూటీ కమిషనర్, ఈవో భూపతిరాజు కిషోర్‌కుమార్ తెలిపారు.

శృంగారవల్లభస్వామి ఆలయానికి భక్తుల రద్దీ

పెద్దాపురం, జూన్ 8: కాకికాడజిల్లా పెద్దాపురం మండలంలోని తిరుపతి శృంగారవల్లభస్వామి ఆలయానికి శనివారం భక్తులు అధిక సంఖ్యలో పోటెత్తారు. స్వామివారి దర్శనానికి భక్తులు తెల్లవారు జామునే బారులు తీరారు. టిక్కెట్ల విక్రయం ద్వారా రూ.2,99,950 అన్నదాన విరాళాలు రూ.89,619 ఆదాయం, కేశ ఖండన ద్వారా రూ.12,080, తులాభారం రూ.750, లడ్డూ ప్రసాదం ద్వారా 25,770, కానుక ద్వారా రూ.350 వెరసి రూ.4,28,519 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. సుమారు 15 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారని తెలిపారు. దేవస్థానం అర్చకులు పెద్దింటి నారాయణాచార్యులు పాల్గొన్నారు.





శృంగారవల్లభస్వామి దర్శనానికి వేచి ఉన్న భక్తులు

అప్పనపల్లి వెంకన్నకు పోటెత్తిన భక్తులు

● బాలబాలాజీ దేవస్థానం ఆదాయం రూ.4,18,282



మామిడికుదురు, జూన్ 8: అప్పనపల్లి బాలబాలాజీ దేవస్థానం శనివారం భక్తులతో కిటకిటలాడింది. తెల్లవారుజాము నుంచి భక్తులు వైనతేయ నదిలో స్నానమాచరించి స్వామివారి దర్శనానికి బారులు తీరారు. కొత్త, పాత ఆలయాలు భక్తులతో కిక్కిరిశాయి. శనివారం స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని 4,585 మంది భక్తులు దర్శించుకున్నారని, 3,471మంది అన్నప్రసాదం స్వీకరించారని, వివిధ ఆర్జిత సేవల ద్వారా రూ.4,18,282 ఆదాయం వచ్చిందని సహాయ కమిషనర్ జి.మాధవి తెలిపారు. భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా ఏసీ, సిబ్బంది ఏర్పాట్లు చేశారు.

నిత్యాన్నదానానికి రూ.10వేలు విరాళం

బాలబాలాజీ స్వామి నిత్యాన్నదాన పథకానికి యలమంచిలి గ్రామం వైవీలంక బాడవకు చెందిన పాతబళ్ల సూర్యనారాయణ-సుధారాణి దంపతులు రూ.10వేలు విరాళాన్ని అందించారు. దాత దంపతులకు స్వామివారి చిత్రపటం, ప్రసాదం అందించారు.

సత్యదేవా నిత్యాన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం

అన్నవరం, జూన్ 8: అన్నవరం దేవస్థానంలో నిర్వహిస్తున్న సత్యదేవా నిత్యాన్నదాన పథకానికి శనివారం హైదరాబాద్‌కు చెందిన వి.మల్లపురాజు రూ.1,00,116లు విరాళంగా అందజేశారు. ఈ మొత్తాన్ని దాత అన్నదాన సూపరింటెండెంట్ కంచి మూర్తికి అందజేయగా ఆయన దాతను అభినందించి వారికి స్వామివారి ప్రసాదం, ప్రత్యేక దర్శనం కల్పించారు.



సూపరెంటెండెంట్ కంచి మూర్తికి విరాళం అందజేస్తున్న దాత

వర్మపై దాడి ఘటన దర్యాప్తునకు ప్రత్యేక బృందం

● ఫిర్యాదు చేసిన వన్నెపూడి సర్పంచ్

గొల్లప్రోలురూరల్, జూన్ 8: గొల్లప్రోలు మండలం వన్నెపూడిలో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మపై దాడి సంఘటనపై దర్యాప్తు కోసం ప్రత్యేక పోలీసు బృందాన్ని ఏర్పాటు చేయనున్నారు. దాడి సంఘటనపై వర్మ, ఇతర టీడీపీ నేతలు జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో గొల్లప్రోలు పోలీసుస్టేషన్ పరిధిలో అందిన ఫిర్యాదులు, పోలీసుల విచారణ తదితర నివేదికలను ఎస్పీ కార్యాలయానికి పంపాలని ఆదేశాలు అందాయి. ఒక సీఐ నేతృత్వంలో బృందం ఈ సంఘటనను విచారిస్తుందని పోలీసులు తెలిపారు. శుక్రవారం రాత్రి జరిగిన సంఘటనపై వన్నెపూడి సర్పంచ్ కందా సుబ్రహ్మణ్యం గొల్లప్రోలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో జనసేన పార్టీకి అనుకూలంగా పనిచేయడంతో వర్మ తమ ఇంటికి వచ్చినట్లు సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ నేపథ్యంలో ఇటీవల జనసేన పార్టీలో చేరిన మాజీ సర్పంచ్ బవిరిశెట్టి రాంబాబు తన రాజకీయ మనుగడ పోతుందనే భావనతో వర్మను హతమారిస్తే తమకు అడ్డురారని భావించి, రాంబాబు అనుచరులు మొయిళ్ల వీరరాఘవరావు, కందా సత్తిబాబు, దొడ్డిపట్ల తిరుపతయ్య, పాలిశెట్టి తమ్మారావు, జ్యోతుల శ్రీను, మొయిళ్ల శ్రీను, జ్యోతుల దత్త, కందా రాంబాబు, శ్రీనివాసరావు, ఎర్రా త్రిమూర్తులు, మొయిళ్ల బేబీ, రాజాతో సహా 70మంది వర్మ తదితరులు తిరిగి వెళుతుండగా రాళ్లు, ఇటుకలు, డ్రింక్ సీసాలు, ఇతర మారణాయుదాలతో దాడి చేసి కారు అద్దాలు పగులగొట్టి హత్యాయత్నానికి పాల్పడ్డారని వివరించారు. కొంత దూరంలో ఉన్న తాము అక్కడకు వెళ్లే సరికి వారు పరారైనట్లు తెలిపారు. దీనిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. శనివారం రాత్రి వరకూ కేసు నమోదు చేయనుట్లు సమాచారం. పోలీసులు వివరాలు తెలిపేందుకు ముందుకు రావడం లేదు.

శ్రీప్రకాష్‌లో టీటీ పోటీలు ప్రారంభం



శ్రీప్రకాష్‌లో హోరాహోరీగా జరుగుతున్న టీటీ పోటీలు

పెద్దాపురం, జూన్ 8: కాకినాడ జిల్లా పెద్దాపురంలోని స్థానిక శ్రీప్రకాష్ సినర్జీస్ పాఠశాలలో రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ ర్యాంకింగ్ పోటీలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఏపీటీటీఏ ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించారు. టీటీ పోటీలను ఉద్దేశించి పాఠశాల డైరెక్టర్, ఏపీటీటీఏ వైస్‌ప్రెసిడెంట్ సీహెచ్ విజయ్‌ప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో అత్యుత్తమ నైపుణ్యాలను ప్రదర్శించాలన్నారు. తద్వారా మరిన్ని విజయాలను భవిష్యత్తులో సాధించగలుగుతామన్నారు. తమ పాఠశాలలో ప్రతీ ఏడాది టేబుల్ టెన్నిస్ పోటీలు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. కోచ్ వేణుగోపాల్ మాట్లాడుతూ టీటీ పోటీలు విద్యార్థుల క్రీడా భవిష్యత్తుకు ఎంతో ఉపకరిస్తుందన్నారు. ఈ పోటీలకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 540మంది క్రీడా కారులు హాజరయ్యారు. మూడు రోజులపాటు ఈ పోటీలు జరుగుతాయని పేర్కొన్నారు. తొలిరోజు అండర్ 11, 13, 15 విభాగంలో బాలురు, బాలికలు తలపడతారన్నారు. ఈ కార్యక్రమంలో టీటీ అంపైర్లు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పూర్తయిన డొంకరాయి పవర్ కెనాల్ పనులు

● ఏపీ జెన్‌కో సీలేరు కాంప్లెక్స్ ఇంజనీర్ ప్రశాంత్‌కుమార్

మోతుగూడెం, జూన్ 8: డొంకరాయి పవర్ కెనాల్ నిర్వహణ పనులు ఆదివారం సాయంత్రంతో ముగుస్తాయని ఏపీ జెన్‌కో సీలేరు కాంప్లెక్స్ సూపరింటెండెంట్ ఇంజనీర్ కేకేవీ ప్రశాంత్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేఖర్లతో మాట్లాడుతూ ఆదివారం అర్ధరాత్రి నుంచి లేదా సోమవారం ఉదయం నుంచి డొంకరాయి పవర్ కెనాల్ ఎల్‌సీ అనుమతులు బ్యాక్ చేయనున్నామన్నారు. గత నెల 28 నుంచి డొంకరాయి పవర్ కెనాల్‌కు అనుమతులు మంజూరు కావడంతో 16 కిలోమీటర్ల పొడవు గల డొంకరాయి పవన్ కెనాల్ రెండు రీచ్‌ల్లో కెనాల్ గట్లు బాగా దెబ్బతిన్న ప్రదేశాల్లో గ్రౌంటింగ్ పనులను, కెనాల్ అడుగు భాగంలో కాంక్రీట్ పనులను దాదాపు పూర్తి చేశామన్నారు. ఆదివారం ఎక్కడైన చిన్నచిన్న పనులు మిగిలి ఉంటే వాటిని కూడా ఆదివారం సాయంత్రంలోపు పనులు పూర్తి చేయిస్తామని అనంతరం గ్రిడ్ అధికార్ల ఆదేశాల మేరకు ఆదివారం అర్ధరాత్రి నుంచి లేదా సోమవారం నుంచి డొంకరాయి పవర్ కెనాల్‌లో నీటిని విడుదల చేసి పొల్లూరు, డొంకరాయి జల విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి పునఃప్రారంభానికి చర్యలు తీసుకుంటామని ఎస్ఈ కేకేవీ ప్రశాంత్‌కుమార్ తెలిపారు.

● కెనాల్ పనులను పరిశీలించిన జెన్‌కో సీఈ

డొంకరాయి కెనాల్ మరమ్మత్తుల పనులను సీలేరు కాంప్లెక్సు చీఫ్ ఇంజనీర్ బి.శ్రీధర్ శనివారం పరిశీలించారు. 16 కిలోమీటర్ల పరిధిలో గల రెండు రీచ్‌ల్లో గల గ్రౌంటింగ్, కాంక్రీట్ పనులను పరిశీలించి, ఎక్కడా ఎటువంటి నాణ్యతా లోపాలు తలెత్తకుండా అధికార్లు పర్యవేక్షణ నిరంతరం ఉండాలని ఇంజనీర్లకు సూచించారు. పనులు ఎప్పటికీ పూర్తి కానున్నాయో అక్కడ ఉన్న ఇంజనీర్లను ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో డొంకరాయి ఈఈలు విజయ్‌కుమార్, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



కెనాల్ అడుగు భాగంలో కాంక్రీట్ పనులను చేస్తున్న కార్మికులు, పనులు పరిశీలిస్తున్న జెన్‌కో సీఈ

ఏపీ పౌల్ట్రీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా కోమట్లపల్లి ఎన్నిక

ఉండ్రాజవరం, జూన్ 8: ఉండ్రాజవరం మండలం కాల్ధరి గ్రామానికి చెందిన జడ్పీటీసీ మాజీ సభ్యుడు, ప్రముఖ పౌల్ట్రీ పరిశ్రమ యజమాని కోమట్లపల్లి వెంకట సుబ్బారావు శనివారం విజయవాడలో జరిగిన కార్యక్రమంలో ఏపీ పౌల్ట్రీ ఫెడరేషన్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈయ న ఇంతవరకు ఫెడరేషన్ వైస్ ఛైర్మన్‌గా పనిచేశారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ కోళ్ల పరిశ్రమ ప్రస్తుతం ఒడిదుడుకులతో నడుస్తోందని, రైతులు సమస్యలు, నష్టాలను ఎదుర్కొంటున్నారని చెప్పారు. సదరు సమస్యలను నూతన ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామని అన్నారు. ఆయన ఎన్నికపట్ల మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు, టీడీపీ మండలాధ్యక్షుడు సింహాద్రి రామకృష్ణ, కోళ్ల పరిశ్రమ యజమానులు గన్నమని వెంకట సుబ్రహ్మణ్యం, కుదప చక్రపాణి, మల్లిన శ్రీనివాసరావు, బూరుగుపల్లి రాంబాబు, బూరుగుపల్లి వెంగళరావు, బూరుగుపల్లి శ్రీనివాసరావు, అభినందనలు తెలిపారు.



వెంకటసుబ్బారావును అభినందిస్తున్న మాజీ సర్పంచ్ వెంకటసుబ్రహ్మణ్యం

పెద్దాపురంలో చోరీ

● 10 కాసుల బంగారు ఆభరణాలు అపహరణ

పెద్దాపురం, జూన్ 8: ఇంట్లో ఎవరూ లేని సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి సుమారు 10 కాసుల బంగారు ఆభరణాలను అపహరించుకుపోయిన సంఘటన కాకికాడ జిల్లా పెద్దాపురం పట్టణ పరిధిలోని ప్లీడర్స్ వీధిలో శనివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ప్లీడర్స్ వీధిలో నివాసం ఉంటున్న నామా సతీష్ బంధువుల ఇంటికి వెళ్లాడు. ఇంట్లో ఎవరూ లేరని గమనించిన దుండ గులు ఇంట్లోకి చొరబడి దోపిడీకి పాల్పడ్డారు. దీనిపై పోలీ సులకు సమాచారం అందించడంతో సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని చోరీ జరిగిన తీరును పరిశీలించారు. క్లూస్ టీమ్‌ను రప్పించి ఆధారాలు కోసం అన్వేషించారు. దీనిపై కేసును నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు.



చోరీ జరిగిన ప్రదేశాన్ని పరిశీలిస్తున్న క్లూస్ టీమ్

విద్యుదాఘాతంతో కార్మికుడి మృతి

జగ్గంపేట, జూన్ 8: రైసు మిల్లులో పనులు చేస్తుండగా విద్యుదాఘాతంతో ఓ కార్మికుడు మృతి చెందాడు. ఈ ఘ టన శనివారం జరిగింది. రాయ వరం మండలం చెల్లూరు గ్రామానికి చెం దిన పోలిశెట్టి వీరవెంకట సత్యనారా యణ జగ్గంపేట మండలం గుర్ర ప్పాలెంలో ఉన్న బాలాజీ రైసుమిల్లులో పెయింటింగ్ పనులు చేస్తున్నాడు. ఇనుప గడించిను జరుపుతుండగా వెల్డింగ్ పనులు చేస్తున్న వైర్లు దానికి తగలడంతో విద్యుత్ షాక్ తగిలింది. దీంతో సత్యనారాయణ అక్కడికక్కడే చనిపోయాడు. జగ్గంపేట పోలీసులు కేసు నమోదు చేశారు.

రంపలో అనూహ్యంగా టీడీపీకి పెరిగిన ప్రజాదరణ

● గతం మాదిరిగానే ఫలించిన కొత్త అభ్యర్థి ప్రయోగం

(రంపచోడవరం)

రంపచోడవరం మన్యం నియోజకవర్గంలో ఈ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి అనూహ్యంగా ప్రజాదరణ పెరిగింది. వివరాల్లోకి వెళితే 2019 ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీకి 59,112 ఓట్లు రాగా వైసీపీకి 98,318 ఓట్లు వచ్చాయి. ఆ ఎన్నికల్లో 39,206 ఓట్ల మెజారిటీతో వైసీపీ విజయం సాధించగా ఈ ఎన్నికల్లో తెలుగుదేశం గత ఎన్నికల కంటే 30,975 ఓట్లను అదనంగా సాధించి ప్రతికూల పరిస్థితులను అధిగమించి, ఊహించని రీతిలో తెలుగుదేశం పార్టీ ప్రజాదరణ పొంది 90,087 ఓట్లను గడించింది. 2019 ఎన్నికల్లో వైసీపీకి 98,318 ఓట్లు సాధించగా ఈ ఎన్నికల్లో 17,370 ఓట్లను కోల్పోయి 80,370 ఓట్లను మాత్రమే సాధించింది. తెలుగుదేశం సాధించిన ఈ విజయానికి గల కారణాలను విశ్లేషిస్తే గత ఎన్నికలన్నిటినీ పరిశీలించి 1983 నుంచి 2019 వరకూ జరిగిన ఎన్నికల్లో 2004 వరకూ ఆరు ఎన్నికల్లో వరుస విజయాలను సాధించి 2009 నుంచి 2019 వరకూ వరుస అపజయాలను చవిచూసింది. 2009లో సుమారు 10 వేల ఓట్ల తేడాతో నష్టపోయిన తెలుగుదేశం పార్టీ 2014లో 20 వేల మేర ఓట్ల నష్టంతో పరాజయం పొందిన టీడీపీ, 2019 ఎన్నికలు వచ్చేసరికి 39,206 ఓట్ల నష్టాన్ని చవి చూసింది. దీంతో ఈస్థానం విషయంలోనూ అభ్యర్థిత్వం విషయంలోనూ అనేక పరిశీలనలు, సర్వేలతోపాటు తీవ్ర కసరత్తు చేసి, కొత్తవారికి ఇవ్వడం ద్వారానే ఇక్కడ విజయం సాధ్యమవుతుందని 1989, 2004 ఎన్నికల ఫలితాల ద్వారా గుర్తించి ఈమారు కొత్తవారిని బరిలో దించారు. ఆ మేరకే ఊహించనిరీతిలో మిరియాల శిరీషదేవి అభ్యర్థిత్వాన్ని ఖరారు చేయగా ఆ మేరకే విజయం కూడా దక్కింది. ఈ విజయం ఎలా ఉందంటే ఏకంగా 2019 కంటే 30,975 ఓట్లను అదనంగా సాధించింది. ఇందులోగల ప్రధాన కారణంగా జనసేన వైపు నిలిచిన యువత ఓటు, బీజేపీ ఓటు కూడా తెలుగుదేశానికి బాగా బదిలీ అయింది. ఫలితంగా వైసీపీ ఓట్ల నుంచి 17,370 ఓట్లను చీల్చడం, పోలింగ్‌లో పెరిగిన 6వేల ఓట్లను దక్కించుకోవడం, గతంలో కంటే ముగ్గురు అభ్యర్థులు తగ్గడం, ఇతరులకు గతంలో వచ్చిన ఓట్లు కూడా మరలడం వంటి అనేక అంశాలు టీడీపీకే మేలు చేశాయి.

టీడీపీ కార్యకర్తలపై వైసీపీ దాడి

● నలుగురికి గాయాలు
● రామకోవెల శుభ్రం చేస్తుండగా జరిగిన వివాదం

కొత్తపల్లి, జూన్ 8: రామకోవెల శుభ్రం చేస్తుండగా అక్కడ నిద్రిస్తున్న యువకుడిని కాసేపు బయట ఉండమని చెప్పిన సంఘటనలో వైసీపీ, టీడీపీ కార్యకర్తల మధ్య శనివారం రాత్రి గొడవ జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం. కాకినాడజిల్లా కొత్తపల్లి మండలం కొండెవరం శివారు కాశివారిపాకలు గ్రామంలో ఉన్న రామాలయాన్ని శుభ్రం చేసేందుకు అదే గ్రామానికి చెందిన మహిళ శనివారం రాత్రి వెళ్లారు. అప్పటికే ఆలయంలో యువకుడు ఫ్యాన్ వేసుకుని నిద్రిస్తున్న సందర్భంలో మహిళ ఆలయాన్ని శుభ్రంచేయాలని కాసేపు బయటకు వెళ్లాలని చెప్పి ఫ్యాన్ స్విచ్చాఫ్ చేసింది. దీంతో కోపోద్రిక్తుడైన యువకుడు మహిళను జుట్టుపట్టుకొని లాగడం, ఈ విషయాన్ని ఆ మహిళ గ్రామంలో ఉన్న పెద్దలకు సమాచారం ఇచ్చింది. దీంతో గ్రామానికి చెందిన వైసీపీకి నాయకుడు వి.వెంకన్నతోపాటు అతని అనుచరులు మహిళను జుట్టపట్టుకొని లాగిన యువకునిపై దౌర్జన్యానికి పాల్పడ్డారు. రామాలయం వద్ద గొడవ జరుగుతుందని గమనించిన టీడీపీ కార్యకర్తలు వెళ్లి గొడవకు కారణాలు ఆరా తీయడంతో ఎన్నికల నేపథ్యంలో ఉన్న మనస్పర్ధలతో వైసీపీ కార్యకర్తలు టీడీపీ కార్యకర్తలపై దాడిచేశారు. దాడిలో రాయుడు వెంకటరమణ, పిల్లి లోవరాజు, వాసంశెట్టి శ్రీను, రాయుడు అప్పారావుకు తీవ్రగాయాలయ్యాయి. తలకు తీవ్ర గాయాలవడంతో చికిత్స కోసం పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం తెలుసుకొన్న కొత్తపల్లి ఎస్ఐ వీపీ స్వామినాయుడు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.





కాశివారిపాకల్లో వైసీపీ దాడిలో గాయాలపాలైన టీడీపీ కార్యకర్తలు

శ్యామ్‌కు సన్మానం

అమలాపురంరూరల్, జూన్8: అమలాపురం కూటమి అభ్యర్థి అయితాబత్తుల ఆనందరావు విజయానికి అహర్నిశలు కృషిచేసిన టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు పిచ్చిక శ్యామ్‌ను పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో సత్కరించారు. బండారులంక పంచాయతీ కార్యాలయం వద్ద శ్యామ్‌ను మాజీ జడ్పీటీసీ చింతా శంకరమూర్తి, సర్పంచ్ పెనుమాల సునీత, మాజీ ఎంపీటీసీలు మాడా మాధవి, ఆకుల చిన్నీ, చింతపట్ల గంగాసత్యనారాయణ సత్కరించారు. పార్టీ విజయంలో భాగస్వాములైన ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా రుద్రహోమం

ఐ.పోలవరం, జూన్ 8: మురమళ్ళ వీరేశ్వరస్వామి ఆలయంలో శనివారం రుద్రహోమం ఘనంగా నిర్వహించారు. పేకేటి శ్యామలకుమార్ ఆధ్వర్యంలో గణపతిపూజ, మండపారాధన, రుద్రహోమం నిర్వహించారు. 29మంది గోత్రనామాలతో పూజ జరిగింది.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

అమలాపురం రూరల్, జూన్ 8: కామనగరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1996-2001 బ్యాచ్‌కు చెందిన విద్యార్థుల ఆత్మీయ కలయిక శనివారం అదే చదువులమ్మ చెట్టు నీడన జరిగింది. విద్యా బుద్ధులు నేర్పించిన గురువులను మంగళవాయిద్యాల నడుమ ఊరేగించారు. నాటి ప్రధానోపాధ్యాయుడు జయదానం, ఉపాధ్యాయులు నిమ్మకాయల శ్రీనివాసరావు, జగదీష్‌కుమార్, ఎస్.లక్ష్మీనరసింహమూర్తి, ఎం.సత్యసాయి, ఆచార్య, పప్పుల శ్రీరామచంద్రమూర్తి, రాయుడు శ్రీరామచంద్రమూర్తి, శాస్త్రిల సమక్షంలోనే అలనాటి జ్ఞాపకాలను స్మరించుకుని పులకించిపోయారు. తమను ఉన్నతులుగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను సత్కరించారు. అలనాటి తరగతి గదుల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు గడిపారు. కార్యక్రమాన్ని నాటి విద్యార్థులు పొణకల గణేష్, చల్లపల్లి ప్రసాద్, భూపతిరాజు సుధీర్, నిచ్చెనకోళ్ల హరిబాబు, భీమన అలేఖ్య, నల్లా విజయ, జంగా గోపాలరావు, వాకా గోపీకృష్ణ, కరాటం దుర్గాదేవి తదితరులు పాల్గొన్నారు.

అక్షర యోధుడు రామోజీకి ఘన నివాళి






అమలాపురం: రామోజీరావుకు నివాళులర్పిస్తున్న మెట్ల రమణబాబు తదితరులు, రావులపాలెం: నివాళులర్పిస్తున్న ఆకుల రామకృష్ణ , ముమ్మిడివరం:మంగళగిరిలో పార్టీ నాయకులతో కలిసి నివాళులర్పిస్తున్న దాట్ల సుబ్బరాజు, రాజోలు: నివాళులర్పిస్తున్న నాయకులు

అమలాపురం టౌన్, జూన్ 8: ఈనాడు అధినేత, సినీ నిర్మాత రామోజీరావు లేని లోటు ఎవరూ తీర్చలేనిదని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు అన్నారు. రామోజీరావు మృతికి సంతాపంగా మెట్ల స్వగృహం వద్ద శనివారం సంతాప సభ నిర్వహించారు. రామోజీ చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన సాధించిన విజయాలను వక్తలు కొనియాడారు. టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడ స్వామినాయుడు, మున్సిపల్ మాజీ చైర్మన్ చిక్కాల గణేష్, మాజీ జడ్పీటీసీ దేశంశెట్టి లక్ష్మీనారాయణ, నాయకులు బొర్రా ఈశ్వరరావు, జంగా అబ్బాయివెంకన్న, శిరగం కృష్ణకుమార్, నల్లా స్వామి, తిక్కిరెడ్డి నేతాజీ, భాస్కర్ల రామకృష్ణ, గంధం శ్రీను, బొర్రా వెంకటేశ్వరరావు, దున్నాల దుర్గ తదితరులు పాల్గొన్నారు. రామోజీరావు మృతి తీరని లోటని మానవతా స్వచ్ఛంద సేవాసమితి అధ్యక్షుడు ముషిణి రామకృష్ణారావు పేర్కొన్నారు. ఎందరికో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత ఆయనకు దక్కుతుందన్నారు. స్థానిక సూర్యనగర్‌లో రామోజీరావు చిత్రపటానికి పలువురు పూలమాలలువేసి నివాళులర్పించారు. సైన్స్ రచయిత డాక్టర్ సీవీ సర్వేశ్వరశర్మ, డాక్టర్ రాయుడు శ్రీరామచంద్రమూర్తి, మాజీ సర్పంచ్ ములపర్తి సత్యనారాయణ, కరాటం ప్రవీణ్, మాడా రాము, మహబూబ్ షకీల, షాహీరా తదితరులు పాల్గొన్నారు. బండారులంకలోని కాంగ్రెస్ జిల్లాశాఖ కార్యాలయంలో రామోజీరావు చిత్రపటానికి జిల్లాశాఖ అధ్యక్షుడు కామన ప్రభాకరరావు ఆధ్వర్యంలో పలువురు పూలమాలలువేసి నివాళులర్పించారు. చేతివృత్తుల సంఘం జిల్లాశాఖ అధ్యక్షుడు దేవాదుల సూర్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించారు. సీపీఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పలువురు రామోజీరావుకు నివాళులర్పించారు. జిల్లా కమిటీ సభ్యులు గుదే దుర్గాప్రసాద్, నూకల బలరామ్, పీతల రామచంద్రరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లాశాఖ అధ్యక్ష, కార్యదర్శులు కుడుపూడి రాఘవమ్మ, ఎస్.సూర్యనారాయణమూర్తి తదితరులు సంతాపం తెలిపారు.

మండపేట: రామోజీరావు మృతి పత్రికా రంగానికి తీరని లోటని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో శనివారం రామోజీ చిత్రపటానికి వేగుళ్ల కూటమి నేతలతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మున్సిపల్ మాజీ చైర్మన్ చుండ్రు శ్రీవరప్రకాష్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఉంగరాల రాంబాబు, వి.సాయికుమార్‌బాబు, మల్లిపూడి గణేష్ పిట్టా రాజు, చుండ్రు సోమరాజు, గెడా శ్రీనివాస్, చేకూరి సూరిబాబు. చింతల శ్రీను, వాదా ప్రసాదరావు, ఆలమూరు మాజీ ఎమ్మెల్యే బిక్కిన కృష్ణార్జునచౌదరి, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ రెడ్డి ప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి వేగుళ్ల లీలాకృష్ణ, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కామన ప్రభాకరావు, బీజేపీ ఇన్‌చార్జి సాయిరాం, జనసేన నేత మర్రెడ్డి శ్రీనివాస్ సంతాపం తెలిపారు.

రావులపాలెం: రామోజీరావు మృతికి పలువురు సంతాపం తెలిపారు. రావులపాలెం టీడీపీ కార్యాలయం వద్ద తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ ఆధ్వర్యంలో రామోజీరావు చిత్రపటానికి నివాళులర్పించారు. టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు గుత్తుల పట్టాభిరామారావు, జక్కంపూడి వెంకటస్వామి, సిద్ధిరెడ్డి శ్రీను, గుర్రాల నాగభూషణం, కోట వెంకటేశ్వరరావు, పడాల బుల్లికొండారెడ్డి, కాసా సాగర్ పాల్గొన్నారు.

కొత్తపేట: తెలుగు పత్రికారంగ కీర్తిని అత్యున్నత స్థానానికి తీసుకువెళ్లిన కలం యోధుడు రామోజీరావు మరణం దేశానికి తీరని లోటని కొత్తపేట ఎమ్మెల్యే విజేత బండారు సత్యానందరావు అన్నారు. ఆయన మృతికి సంతాపంగా శనివారం పంచాయతీ కార్యాలయం వద్ద టీడీపీ శ్రేణులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కంఠంశెట్టి శ్రీనివాసరావు, దర్నాల రామకృష్ణ, ముత్యాల బాబ్జి, పాలూరి సత్యానందం, బూసి భాస్కరరావు, యల్లమిల్లి జగన్మోహనరావు, కాశీ ధనరాజు, బండి రాజు, దేవపాటి వెంకటేశ్వరరావు, చోడపనీడి భాస్కరరావు, బయ్యే రాంబాబు, పాలంగి ఆశీర్వాదం, చిక్కం హనుమంతు, బూసి విష్ణుమూర్తి తదితరులు ఉన్నారు.

అల్లవరం: రామోజీరావు మృతి పత్రిక రంగానికి తీరనిలోటని టీడీపీ మండల అధ్యక్షుడు దెందుకూరి సత్తిబాబురాజు అన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయం వద్ద రామోజీరావు చిత్రపటం వద్ద టీడీపీ, జనసేన నేతలు పుష్పాలు ఉంచి నివాళులర్పించారు. వేగిరాజు వెంకట్రాజు, నార్గన శ్రీనివాస్, చింతా శ్రీనివాస్, పోతుల నాగరాజు, కంకిపాటి వీరబాబు, యాళ్ళ కాసుబాబు, మంతెన సురేష్‌రాజు, చిట్టినీడి దానయ్యనాయుడు, శ్రీనివాస్, రాసూరి రాంబాబు, ఎంపీటీసీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ముమ్మిడివరం: ఈనాడు, మార్గదర్శి సంస్థల అధినేత రామోజీరావు మృతి పత్రికా రంగానికి తీరని లోటని ఎమ్మెల్యే విజేత దాట్ల సుబ్బరాజు(బుచ్చిబాబు) పేర్కొన్నారు. శనివారం మంగళగిరిలోని టీడీపీ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సంతాప సభలో పార్టీ నాయకులు అచ్చెన్నాయుడు, కొండ్రు మురళీ, వర్ల రామయ్య, బొండా ఉమామహేశ్వరరావు, అశోక్‌బాబు, పేరాబత్తుల రాజశేఖర్‌లతో ఆయన పాల్గొని రామోజీరావు చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అలాగే ముమ్మిడివరంలోని టీడీపీ కార్యాలయంలో అర్థాని శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పార్టీ నాయకులు పాల్గొని రామోజీరావు మృతికి సంతాపం వ్యక్తం చేశారు. గొలకోటి దొరబాబు, తాడి నరసింహారావు, చెల్లి అశోక్, పొద్దోకు నారాయణరావు, దొమ్మేటి రమణకుమార్, జనసేన నాయకులు గుద్దటి జమి, దూడల స్వామి, గోదశి పుండరీష్, టీడీపీ నాయకులు పోత్తూరి విజయభాస్కరవర్మ, వేగిరౌతు రాజబాబు, నడిమింటి సూర్యప్రభాకరం, చిక్కాల అంజిబాబు, దంగేటి శ్రీనివాస్, యాళ్ల ఉదయ్, గీసాల కొండలరావు, దాట్ల బాబు, రంకిరెడ్డి రాంబాబు, కురసాల శివబాబు, నడింపల్లి శ్రీనివాసరాజు, చిక్కాల పనసయ్య, బొంతు నాగరాజు, పాటి సతీష్, రేకాడి రాంబాబు, బొంతు నాగరాజు, బొక్కా ధర్మారావు, నడింపల్లి శ్రీనురాజు, చింతలపూడి కొండబాబు, రెడ్డి శ్రీను, గోదశి గణేష్, బూరుగు కల్యాణ్, మట్టా రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

పి.గన్నవరం: స్థానిక జనసేన క్యాంపు కార్యాలయంలో ఈనాడు గ్రూపు సంస్థల చైర్మన్ రామోజీరావు చిత్రపటం వద్ద ఎమ్మెల్యే విజేత గిడ్డి సత్యనారాయణ ఘనంగా నివాళులర్పిం చారు. పిగన్నవరం త్రీరోడ్ సెంటర్‌లో రామోజీరావు చిత్ర పటం వద్ద టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి గుత్తుల రామ కృష్ణ ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు నివాళులర్పించారు. కాపు జేఏసీ నాయకులు కల్వకొలను తాతాజీ, మున్సిపల్ ప్రతిపక్ష నేత ఏడిద శ్రీను, నాయకులు సంసాని పెద్దిరాజు, శిరిగినీడి వెంకటేశ్వర రావు, వాసంశెట్టి కుమార్, పల్లి మోసే, ఆరుమిల్లి లాల్‌బాబు, పులపర్తి రవికుమార్, యల్లమిల్లి చిట్టిబాబు, యడ్ల ఏసుభాస్కరావు, తాటికాయల శ్రీనివాసరావు, సుంకర వెంకటకృష్ణ, గనిశెట్టి ఈశ్వర్, పల్లి రామ్మూర్తి పాల్గొన్నారు.

మలికిపురం: రామోజీరావు మృతి పట్ల శనివారం మలికిపురం సెంటర్‌లో జరిగిన సభలో కూటమి నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. గుండుబోగుల పెదకాపు, అడబాల యుగంధర్, గుబ్బల శ్రీనివాస్, ముప్పర్తి నాని, చాగంటి స్వామి, గెడ్డం సింహ, గుబ్బల ఫణికుమార్, మాలే శ్రీనివాసనగేష్, కాకి లక్ష్మణ్, జక్కంపూడి శ్రీదేవి, అడబాల రత్నజ్యోతి, అంజన, సత్యముని, బొక్కా గోవిందు, రావూరి నాగు, కుసుమ నాని పాల్గొన్నారు.

రాయవరం: రామోజీరావు మృతికి శనివారం పలువురు సంతాపం వ్యక్తం చేశారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో టీడీపీ నేత వుండవిల్లి రాంబాబు ఆధ్వర్యంలో రామోజీరావు చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కేతా శ్రీను, నల్లమిల్లి రాజేశ్‌రెడ్డి, ఎస్‌కే వల్లి, నల్లమిల్లి హరికృష్ణ, మచ్చా సూర్యారావు, నేతల సురేష్, చల్లా సత్యనారాయణ, కం దుకూరి గంగరాజు, అరుణ్‌కుమార్, పట్నాల జగదీష్, ఎన్.స త్యనారాయణ, బి.దుర్గా ప్రసాద్, బి.రాజు పాల్గొన్నారు.

మామిడికుదురు: పత్రిక, సినిమా రంగంలో విశేష సేవలందించిన రామోజీరావు మృతి తీరని లోటని పలువురు ఆయన సేవలు కొనియాడారు. శనివారం మామిడికుదురు సెంటర్‌లో ఆయన చిత్రపటం ఏర్పాటుచేసి టీడీపీ నాయకులు పూలమాలలువేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో భూపతిరాజు ఈశ్వరరాజువర్మ, ఈలి శ్రీనివాస్, నూదా బాబ్జి, కోటిపల్లి రత్నమాల, చుట్టుగుళ్ల కిశోర్, వర్థినేని బాబ్జి, ఉండ్రు శ్రీరామారావు, కృష్ణంరాజు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మామిడికుదురులో ఎస్టీయూ మండల శాఖ ఆధ్వ ర్యంలో రామోజీరావు చిత్రపటానికి ఎస్టీయూ నాయ కులు పూలమాలలువేసి నివాళులర్పించారు. కారుపల్లి కల్యాణ్‌బాబు, కొమ్ముల వీరరాఘవరావు, మట్టా నాగరాజు పాల్గొన్నారు.

కపిలేశ్వరపురం: రామోజీరావు మృతికి జనసేన మండపేట నియోజకవర్గ ఇన్‌చార్జి వేగుళ్ల లీలాకృష్ణ, టీడీపీ సీనియర్ నేత నెక్కంటి బాలకృష్ణ శనివారం సంతాపం తెలిపారు. వేల మందికి ఉద్యోగ, ఉపాధి కల్పించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

అంబాజీపేట: రామోజీరావు మృతికి కూటమి నేతలు సంతాపం తెలిపారు. స్థానిక నాలుగురోడ్ల జంక్షన్‌లో ఆయన చిత్రపటం వద్ద నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు గణపతి వీరరాఘవులు, నాగాబత్తుల వెంకటసుబ్బారావు, కొర్లపాటి గోపి, చిన్నం బాలవిజయరావు, బొంతు పెదబాబు, అరిగెల బలరామమూర్తి, దొమ్మేటి సాయికృష్ణ, గుడాల ఫణి, దొమ్మేటి శ్యామ్, పితాని రామకృష్ణ, రవణం రాము పాల్గొన్నారు.

రామచంద్రపురం(ద్రాక్షారామ): రామోజీరావు మృతికి శనివారం పలువురు సంతాపం తెలిపారు. రామచంద్రపురంలోని రిటైర్డ్ ఎంప్లాయిస్ భవనంలో రామోజీరావు చిత్రపటానికి విశ్రాంత ఉద్యోగులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కవి, విశ్రాంత ఉపాధ్యాయుడు తటవర్తి రాఘవరాజు, గుబ్బల సూర్యారావు పాల్గొన్నారు.

అయినవిల్లి: రామోజీరావు మృతికి టీడీపీ మండల అధ్యక్షుడు చిట్టూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. శనివారం ముక్తేశ్వరం సెంటర్‌లో రామోజీరావు చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. రాష్ట్ర కార్యదర్శి మద్దాల సుబ్రహ్మణ్యేశ్వరరావు, హెచ్‌ఆర్డీ సభ్యులు నేదునూరి వీర్రాజు, కళ్లేపల్లి సుబ్బరాజు, బిక్కిన వీరేశ్వరజయకుమార్, కుడుపూడి దుర్గారావు, సయ్యపురాజు సత్యనారాయణరాజు, మాజీ ఎంపీపీ సలాది పుల్లయ్యనాయుడు, ఎం.వెంకటేశ్వరరావు, బడుగు భాస్కరజోగేష్, వస్కా శ్యామ్‌సుందర్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్వేది: రామోజీ గ్రూపు సంస్థల అధినేత రామోజీరావు మృతి తీరని లోటని జనసేన, టీడీపీ, బీజేపీ మండల నాయకులు అన్నారు. శనివారం సఖినేటిపల్లి మండలంలో పలుచోట్ల రామోజీరావు చిత్రపటానికి పూలమాలలువేసి ఘన నివాళులర్పించారు. గెడ్డం మహలక్ష్మిప్రసాద్, ముప్పర్తి నాని, ఆకన బాబ్జినాయుడు, ఉండపల్లి అంజి, తిరుమాని ఆచార్యులు, కొల్లు రాము, షరాగుల రాజారత్నం, కూటమి నాయకులు సంతాపం తెలిపారు.

రాజోలు: రామోజీరావు మృతి బాధాకరమని టీడీపీ మండల అధ్యక్షుడు గుబ్బల శ్రీనివాస్ అన్నారు. శనివారం రాజోలులో ఎన్టీఆర్ విగ్రహం వద్ద రామోజీరావు చిత్రపటానికి పూలమాలలువేసి కూటమి నాయకులు, కార్యకర్తలు నివాళులర్పించారు. కార్యక్రమంలో మండలానికి చెందిన జనసేన అధ్యక్షుడు సూరిశెట్టి శ్రీనివాస్, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి చాగంటి స్వామి, వైస్ ఎంపీపీ పొలమూరి శ్యామ్‌బాబు, కసుకుర్తి త్రినాథస్వామి, మోకా పార్వతి, గాలిదేవర వెంకన్నబాబు, బోళ్ల రాజేష్, మానుకొండ దుర్గాప్రసాద్, కోఆప్షన్ సభ్యుడు షేక్ ఇస్మాయిల్, గుబ్బల కుమార్, కడలి వెంకటరమణారావు, విశ్రాంత ఎంఈవో జొన్నలగడ్డ గోపాలకృష్ణ, కడలి నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఆలమూరు: రామోజీరావుకు ఆలమూరులో శనివారం ఘన నివాళులర్పించారు. స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రామోజీరావు చిత్రపటానికి టీడీపీ నాయకులు పూలమాలలువేసి నివాళులర్పించారు. తెలుగు పత్రికా రంగంలో ఆయన చేసిన సేవలను కొనియడారు. రామోజీ అమర్‌రహే అంటూ నినాదాలు చేశారు.

ఉప్పలగుప్తం: రామోజీరావు మృతికి టీడీపీ, జనసేన ఆధ్వర్యంలో శనివారం పలువురు సంతాపం తెలిపారు. గొల్లవిల్లి సెంటర్‌లో రామోజీ చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించారు. టీడీపీ మండల అధ్యక్షుడు అరిగెల నానాజీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో టీడీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేశంశెట్టి వెంకటలక్ష్మీనారాయణ, సర్పంచ్ నల్లా బాబండి, గొలకోటి సత్తిరాజు, చిక్కం కాసు, అడబాల సత్యనారాయణ, చీకట్ల ఏసు, చిక్కం పెద్దబ్బులు, నందుల సత్తిరాజు, జిన్నూరి శ్రీను, ఆకేటి పెద్ద, చప్పిడి కిరణ్, చిక్కం ఉమేష్, నాగారపు అర్జునరావు, పెమ్మిరెడ్డి సత్యనారాయణ, నందుల దొరబాబు, మల్లాడి వెంకటరమణ, ఆకుల జగపతిరాంబాబు, చప్పిడి వెంకటనాగేశ్వరరావు, కడలి శ్రీనివాసరావు, మధుర ప్రతాప్, మధుర నరసింహమూర్తి, కాగిత సత్యనారాయణ, కంచుమర్తి శ్రీనివాసరావు, జనసేనకు చెందిన గనిశెట్టి కిశోర్, నాగిరెడ్డి వీర్రాజు, పైబోడి పండుపాల్గొన్నారు.

ఐ.పోలవరం: మురమళ్లలో శనివారం రామోజీరావు చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఈనాడు ఏజంట్ ఏలూరి మూర్తి, జంపన బాబు, గోకవరపు వెంకట్రాజు, కటారి నాని, గాదిరాజు లక్ష్మణరాజు, నడింపల్లి సోమరాజు, ఆచంట సుభాష్, గోకవరపు వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

కౌలు హక్కునకు బహిరంగ వేలం ప్రకటన

డా॥బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా, కపిలేశ్వరపురం (మం) కపిలేశ్వరపురం గ్రామంలో వేంచేసియున్న శ్రీ అగస్త్యేశ్వర, పాపవినాశేశ్వరస్వామివారి దేవస్థానం, మరియు కపిలేశ్వరపురం (మం) మాచర గ్రామంలో వేంచేసియున్న శ్రీ జనార్ధనస్వామి మరియు శ్రీరాజలింగేశ్వరస్వామి దేవాలయములకు సంబంధించి సంపూర్ణ హక్కు భక్తములో కలిగిన ఈ క్రింది పేర్కొన్న భూములకు 2024-2025 నుండి 2026-2027 వరకు అనగా 3 సంల కాల పరిమితికి వేలం నిర్వహింపబడును. ఆసక్తిగలవారు ధరావత్తు చెల్లించి పాట పాల్గొనవచ్చును. ఇతర షరతులకు దేవస్థానం కార్యాలయం పనివేళ యందు సంప్రదించవలెను.

వ.నెం	దేవస్థానం పేరు	గ్రామం	విస్తీర్ణం ఎ.సెం	వేలం పాట తేదీ
1)	శ్రీ జనార్ధనస్వామివారి దేవస్థానం	మాచర	15.78	21.6.2024 శుక్రవారం మధ్యాహ్నం గం.2లకు మాచర దేవస్థానం నందు
2)	శ్రీ రాజలింగేశ్వరస్వామి దేవస్థానం	మాచర	12.46	
1)	శ్రీ అగస్త్యేశ్వర, పాపవినాశేశ్వరస్వామి వారి దేవస్థానం	కపిలేశ్వరపురం	13.96	21.6.2024 శుక్రవారం ఉదయం గం.10లకు కపిలేశ్వరపురం దేవస్థానం నందు

కపిలేశ్వరపురం ది.08-06-2024 కార్యనిర్వహణాధికారి

ఎన్డీఏ అభ్యర్థుల గెలుపు రాష్ట్ర అభివృద్ధికి మలుపు

మలికిపురం, జూన్ 8: ఎన్డీఏ అభ్యర్థుల గెలుపు రాష్ట్ర అభివృద్ధికి మలుపు అని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు ముదునూరి చినబాబురాజు అన్నారు. లక్కవరంలో టీడీపీ మండల అధ్యక్షుడు అడబాల యుగంధర్ అధ్యక్షతన శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ చరిత్రలో ఇటువంటి గొప్ప విజయాన్ని ఎన్నడూ చూడలేదన్నారు. రాజోలు నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి దేవ వరప్రసాద్‌కు, అమలాపురం పార్లమెంటు అభ్యర్థి గంటి హరీష్‌మాధుర్‌కు ఎవరకు రాని మెజార్టీ వచ్చిందన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు అడబాల యుగంధర్, ముప్పర్తి నాని, గుబ్బల శ్రీనివాస్, చాగంటి స్వామి, రాపాక నవరత్నం, తాడి సత్యనారాయణ, జంపన సత్యనారాయణరాజు, అల్లూరి శరత్‌రాజులు పాల్గొన్నారు.

ఆత్మగౌరవ కవాతును విజయవంతం చేయండి

ఐ.పోలవరం, జూన్8: ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ ఉత్సవాల్లో భాగంగా జూలై 7న వరంగల్‌లో జరిగే మాదిగల ఆత్మగౌరవ కవాతును విజయవంతం చెయ్యాలని కొమరగిరి జాంబవన్‌పేటలో సవరపు భైరవమూర్తి మాదిగ అధ్యక్షతన శనివారం జరిగిన ఎమ్మార్పీఎస్ సమావేశం పిలుపునిచ్చింది. జిల్లా మహాజన సోషలిస్టు పార్టీ ఉపాధ్యక్షుడు వీధి చిరంజీవిమాదిగ, పలివెల మోహనరావుమాదిగ, కండవల్లి ఏలియామాదిగ, ఉందుర్తి విజయ్, కిషోర్‌బాబు, ముమ్మిడివరం మన్యంమాదిగ, ఉందుర్తి ప్రకాష్‌మాదిగ, సవరపు వెంకటరమణమాదిగ, వీధి బాబీమాదిగ పాల్గొన్నారు.

సార్వత్రిక ఎన్నికల విధుల్లో ఇబ్బందులు

అమలాపురం టౌన్, జూన్ 8: సార్వత్రిక ఎన్నికల విధి నిర్వహణలో ఎదురైన సమస్యలతో పాటు పలు అంశాలపై జిల్లా గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం జిల్లాశాఖ సమావేశంలో చర్చించారు. జిల్లా శాఖ అధ్యక్షుడు సాధనాల యెల్లేశ్వరరావు అధ్యక్షతన అమలాపురం తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో శనివారం జిల్లా కార్యవర్గంతో నిర్వహించిన సమావేశానికి రెవెన్యూ జేఏసీ రాష్ట్ర చైర్మన్ వాసా ఎస్.దివాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర ప్రచార కార్యదర్శి మద్దాల బాపూజీ, సహ అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటగణేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి మల్లేశ్ పాల్గొన్నారు.

వంగవీటి రాధాను కలిసిన త్సవటపల్లి

కాట్రేనికోన, జూన్ 8: చెయ్యేరుకు చెందిన జనసేన నాయకుడు త్సవటపల్లి నాగభూషణం వంగవీటి మోహనరంగా తనయుడు రాధాను విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిసి ముచ్చటించారు. ప్రస్తుత రాజకీయ పరిణామాలపై చర్చించారు. నాగభూషణం వెంట ముద్దన శ్రీను, గోదాసి పుండరీష్, బసవా మురళి, మణికుమార్, నంద్యాల సురేంద్ర ఉన్నారు.

టిడ్కో గృహాల వద్ద చెత్త తొలగింపు

మండపేట, జూన్ 8:టిడ్కో గృహాలను శుక్రవారం ఎమ్మెల్యే విజేత వేగుళ్ల జోగేశ్వరరావు సందర్శించి కాలనీవాసుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గృహాల వద్ద ఉన్న చెత్త, వ్యర్థాలను తొలగించాలని మున్సిపల్ అధికారులను వేగుళ్ల జోగేశ్వరరావు ఆదేశించారు. శనివారం మున్సిపల్ సిబ్బంది చేపట్టిన చెత్త తొలగింపు పనులను వేగుళ్ల పర్యవేక్షించారు. మున్సిపల్ డీఈఈ శ్రీనివాస్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ లావణ్య, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ప్రజలదే అంతిమ నిర్ణయం

రావులపాలెం, జూన్ 8: ప్రజాస్వామ్యంలో ప్రజలదే అంతిమ నిర్ణయమని, తన వెన్నంటే నడిచిన వైసీపీ కార్యకర్తలకు, నాయకులకు అందరికి ధన్యవాదాలని మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. రావులపాలెం వైసీపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. నూతనంగా ఎన్నికైన సీఎం చంద్రబాబు, ఎంపీ విజేత హరీష్‌మాధుర్, ఎమ్మెల్యే విజేత బండారు సత్యానందరావుకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యకర్తలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానన్నారు. వైసీపీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

నారా లోకేశ్‌ను కలిసిన దెందుకూరి



అల్లవరం, జూన్8: టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేశ్ అత్యధిక మెజార్టీతో గెలుపొందడంతో టీడీపీ మండల అధ్యక్షుడు దెందుకూరిసత్తిబాబురాజు ఉండవల్లిలో ఆయనను కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించారు. రాష్ట్రంలో టీడీపీ, జనసేన, బీజేపీ ఘన విజయం సాధించడంపై వారు ఆనందోత్సవాలు పంచుకున్నారు.

గిడ్డి సత్యనారాయణకు అభినందనలు

పి.గన్నవరం, జూన్ 8: స్థానిక జనసేన కార్యాలయంలో ఎమ్మెల్యే విజేత గిడ్డి సత్యనారాయణకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీపథకం ఉద్యోగులు పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. నియోజకవర్గంలోని నాయకులు, ఉద్యోగులు, కార్యకర్తలు ఆయనకు అభినందనలు తెలిపారు. ఆయనను కలిసిన వారిలో ఇన్‌చార్జ్ ఏపీవో లక్ష్మీనారాయణ, ఫీల్డ్‌అసిస్టెంట్లు ఆకుల నాగప్రసాద్, వెంగలరావు, పల్లప రాజు, శ్రీహరి, భవాని, సీమయ్య ఉన్నారు.

లీలాకృష్ణకు అభినందనలు

కపిలేశ్వరపురం, జూన్ 8: ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరరావు భారీ మెజార్టీతో గెలిపొందేందుకు కీలకపాత్ర పోషించిన జనసేన ఇన్‌చార్జి వేగుళ్ల లీలాకృష్ణను శనివారం మండపేట లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు వల్లూరులో కలిసి అభినందనలు తెలిపి సత్కరించారు. అలాగే వల్లూరులోని స్వగృహంలో లీలాకృష్ణను మండపేట కలువపువ్వు సెంటర్‌కు చెందిన ఆర్‌ఆర్‌ఆర్ ఆటో యూనియన్ సభ్యులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్యే విజేత వేగుళ్లకు అభినందనలు

మండపేట, జూన్ 8: ఎమ్మెల్యేగా విజయం సాధించిన వేగుళ్ల జోగేశ్వరరావును శనివారం అమలాపురానికి చెందిన మాజీ మంత్రి మెట్ల తనయుడు మెట్ల రమణబాబు, సొంబాబు, అబ్బాయి వెంకన్న, ఆలమూరు మండలం నేతలు గుణ్ణం రాంబాబు తదితరులు కలిసి సత్కరించారు. మండపేట నియోజకవర్గానికి చెందిన టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు వేగుళ్లను కలిసి అభినందనలు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు వేగుళ్లను కలిసిన వారిలో ఉన్నారు.

ఆనందరావుకు మంత్రి పదవి ఇవ్వాలి

అమలాపురం రూరల్, జూన్ 8: అన్నివర్గాల ప్రజలతో పాటు దళిత వర్గాలకు వెన్నంటి ఉండే సీనియర్ నాయకుడు అయితాబత్తుల ఆనందరావుకు కూటమి ప్రభుత్వంలో మంత్రి పదవి ఇవ్వాలని బాబూజగ్జీవన్‌రామ్ వెల్ఫేర్ సొసైటీ సమావేశం కోరింది. సొసైటీ అధ్యక్షుడు మోకాటి నాగేశ్వరరావు అధ్యక్షతన శనివారం నడిపూడిలో సమావేశం నిర్వహించి ఈ మేరకు టీడీపీ అధినేత చంద్రబాబుకు విజ్ఞప్తి చేశారు. నాయకులు కాప నాగభూషణం, చాట్ల సత్యనారాయణ, తొత్తరమూడి ప్రభాకరరావు, మోకాటి అమ్మిరాజు, మంద వెంకటేశ్వరరావు, ఉందుర్తి సత్యనారాయణ, కొడమంచిలి కృష్ణ పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో 15కేసులు పరిష్కారం

యానాం, జూన్8: యానాం తాలూకా లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం యానాం సబ్‌కోర్టులో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. జడ్జి కె.రాజామోహన్ ఆధ్వర్యంలో కేసులను విచారించి రూ.10.61లక్షల విలువైన సివిల్, క్రిమినల్ కేసులను, చెక్‌బౌన్స్ కేసులు వెరసి 15కేసులు పరిష్కరించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

రావులపాలెం, జూన్ 8: ఈతకోట సబ్‌స్టేషన్ పరిధిలో ఫీడర్ల మరమ్మతు నేపథ్యంలో ఆదివారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ ఎం.రవికుమార్ తెలిపారు. ఈతకోట సెక్షన్ పరిధిలో గోపాలపురం, ఈతకోట, ముమ్మిడివరప్పాడు, లక్ష్మీపోలవరం, పొడగట్లపల్లి, మట్లదొడ్డి, దేవరపల్లి, వెదిరేశ్వరం, కోసూరినగర్, గరువు, కేతరాజుపల్లి, చెల్లిరేవు గ్రామాల్లో ఉదయం 9నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

ఘనంగా బీబీ ఫాతిమా కల్యాణోత్సవం

మామిడికుదురు, జూన్ 8: మహ్మద్ ప్రవక్త తనయురాలు, ముస్లింల ఆరాధ్య దేవత బీబీఫాతిమాజెహరా-హజరత్‌అలీల కల్యాణోత్సవాన్ని శనివారం భక్తులు నగరంలో ఘనంగా నిర్వహించారు. నగరం పెదపంజీషాలో జరిగిన కవి సమ్మేళనంలో పలువురు ఉర్దూ కవులు తమ కవిత్వాల ద్వారా కల్యాణ ముఖ్య ఘట్టాలను భక్తులకు వివరించారు. అనంతరం మౌలాలీ పంజా నుంచి భార్గహే ఫాతిమా పంజా వరకు విద్యుత్ దీపాల తోరణాలతో ఊరేగింపు చేశారు. అనంతరం మిలాద్ జరిగింది. ఆయా కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

బాలిక అదృశ్యంపై కేసు నమోదు

పి.గన్నవరం, జూన్ 8: మండలంలోని ఒక గ్రామంలో బాలిక శుక్రవారం అర్ధరాత్రి నుంచి కనిపించడంలేదని బాలిక తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఎస్‌ఐ బి.శివకృష్ణ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అంతర్జాతీయ కిక్‌బాక్సింగ్ పోటీలకు నిహారిక ఎంపిక

రామచంద్రపురం(ద్రాక్షారామ), జూన్ 8: రామచంద్రపురం పట్టణం చింతపల్లి సూరన్ననగర్‌కు చెందిన కారుమూరి నిహారిక థాయిలాండ్‌లో జరగనున్న అంతర్జాతీయ కిక్‌బాక్సింగ్ పోటీలకు ఎంపికైనట్లు కోచ్ బి.కె. రత్నం తెలిపారు. నిహారికను శనివారం బి.కె.రత్నం, నేషనల్ కిక్‌బాక్సింగ్ రిఫ్రీ కోచ్ అంజనీకుమార్ ఘనంగా సత్కరించారు.

మొక్కు తీర్చుకున్న టీడీపీ నాయకులు

మామిడికుదురు, జూన్ 8: రాష్ట్రంలో కూటమి అధికారంలోకి రావడంతో శనివారం గోగన్నమఠం టీడీపీ నాయకులు మొక్కు తీర్చుకున్నారు. మాజీ సర్పంచ్ లంకే శ్రీనివాస్ ఆధ్వర్యంలో 35మంది టీడీపీ నాయకులు గ్రామం నుంచి అప్పనపల్లి బాలబాలాజీ ఆలయం వరకు పాదయాత్ర చేసి మొక్కు తీర్చుకున్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. వీరికి మామిడికుదురులో టీడీపీ నాయకులు, అప్పనపల్లిలో జనసేన నాయకులు స్వాగతం పలికి శాలువాలుకప్పి అభినందించారు.

మొక్కు తీర్చుకున్న నర్సిపూడి జన సైనికులు

ఆలమూరు, జూన్ 8: సార్వత్రిక ఎన్నికల్లో పిఠాపురం నుంచి జనసేన అధినేత పవన్‌కల్యాణ్, కొత్తపేట నుంచి బండారు సత్యానందరావు భారీ మెజార్టీతో విజయం సాధించాలని, రాష్ట్రంలో కూటమి విజయం సాధించి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటూ నర్సిపూడి జనసైనికులు మొక్కుకున్నారు. శనివారం కొత్తపేట జనసేన ఇన్‌చార్జ్ బండారు శ్రీనివాస్ మద్దతుతో నర్సిపూడి నుంచి వాడపల్లికి పాదయాత్ర చేసి మొక్కు తీర్చుకున్నారు. నర్సిపూడికి చెందిన ఆలమూరు ఏఎంసీ మాజీ చైర్మన్ దునే స్వామినాయుడు పాదయాత్రలో పాల్గొన్నారు.

నేడు నియోజకవర్గానికి సుభాష్ రాక

రామచంద్రపురం, జూన్ 8: ఎమ్మెల్యే విజేత వాసంశెట్టి సుభాష్ ఆదివారం రామచంద్రపురం నియోజకవర్గానికి రానున్నారు. ఓట్ల లెక్కింపు అనంతరం విజయవాడ వెళ్లి టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, యువ నాయకుడు లోకేష్, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌లను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం మూడు గంటల నుంచి రామచంద్రపురంలో స్వగృహంలో అందుబాటులో ఉంటానని తెలిపారు.

పాదయాత్ర చేసి మొక్కు తీర్చుకున్న రవికుమార్

కె.గంగవరం, జూన్8: కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాలని, వాసంశెట్టి సుభాష్ ఎమ్మెల్యేగా గెలిస్తే వాడపల్లి వెంకటేశ్వరస్వామి వద్దకు పాదయాత్రగా వస్తానని మాజీజడ్పీటీసీ మేడిశెట్టి రవికుమార్ మొక్కుకున్నారు. శనివారం ఆయన స్వగ్రామం గుడిగళ్ళభాగ నుంచి గంగవరం, సత్యవాడ, యండగండి మీదుగా వాడపల్లికి పాదయాత్రగా వెళ్లారు. వెంకటేశ్వరస్వామిని దర్శించుకుని మొక్కు చెల్లించు కున్నారు.